

# ముండా? ముత్తయిదా?

పాత్రుని లక్ష్మణరావు, బి. ఏ., బి. ఇడి.

ఇరవైయో శతాబ్దములో నాగరికత చాలా ఎక్కువై పోయింది నాగరికత అంటే ఎందులో అని సందేహము రావచ్చు ఒక దాన్లో ఏమిటి? అన్నింటిలోను మార్పే! కట్టులో మార్పు, క్రాపింగులో మార్పు, బట్టలో మార్పు, బొట్టులో మార్పు, తిండిలో మార్పు, తిరగడంలో మార్పు, మాటలో మార్పు, మోసంలో మార్పు, వ్యాసరచనలో మార్పు, విమర్శనలో మార్పు వేయేల, ఊహాప్రపంచంలో అంతయు మార్పే!

నాగరికత పట్నంలోనుంచి పల్లెలకు వెంటనే పాకి పోతోంది ఎందుకంటే రోజు కో Fashion వస్తోంది. అట్టి రోజులు వుండలేముకదా అని ఏడుస్తూ పల్లెలకు పోతోంది

విజయనగరంలో నరిసింహం అనే చిరకాలస్నేహితు డొకడున్నాడు అతడు మంచి బ్రాహ్మణవంశములోని వాడు అతడు అక్కడ బోర్డు కట్టుకొని కొంత ధనార్జన చేస్తున్నాడు ఏంబోర్డో అని వెంటనే అనుమానం రావచ్చు ఎందుచేతంటే ఈకాలంలో అన్నీ బోర్డులే! మనవాడు ప్లీడరిబోర్డు కట్టుకున్నాడు అతనికి యిద్దరే కూతుళ్లున్నారు పెద్దమ్మాయిపేరు సుశీల చిన్నమ్మాయి పేరు సుగుణమణి

సుశీల సౌందర్యవతి, చంద్రనిముఖం, విశాల నేత్రాలు నల్లని ముంగురులు, పడ్డుపొడుగు తగిన శరీర సౌష్ఠవము. సుగుణమణియు సుశీలకన్న అందానికి తీసిపోదుకాని వయస్సులో రెండేండ్లు చిన్న సుగుణమణికి పదునారేండ్లు నిండేయి. తండ్రి గారాబముతో చూచుచు యింగ్లీషు కళాశాలయందు వాళ్లకు చదువు చెప్పించుచుండెను మన నరిసింహానికి ప్లీడరువృత్తియందు ధనసంపాదన లేకపోయినను, పిత్రార్జితపు ఆస్తివల్ల సాలుకి రెండువేలు వస్తాయి అందుచే పడోదాను ఒక కారుకూడ కొన్నాడు సుశీల, సుగుణమణి రోజు కళాశాలకు కారు మీదనే పోవుగా పోతారు సాయంత్రం రోజు తండ్రితో షికారుపోవడం వుంది.

మన నరసింహానికి వెంకట్రావు అనే మిత్రుడున్నాడు. ఇతడుకూడ న్యాయవాదేకాని పూర్వాచార పరాయణులోని వాడు ఆడవాళ్లు చదువన్నా, 'platform' మీదకు వచ్చి 'lectures' యివ్వడమన్నా యిష్టముండేది కాదు ఆడది platform ఎక్కితే శీలం అనుమానించవలసిందనే వాళ్లలో వొకడు 'ఆడవాళ్లు చదివి ఉద్యోగాలు చేయాలా? నాటకాలలో వేషాలు వేయాలా?' అని అంటాడు ఆడది చదివితే మొగాడు యింట్లో వంట వండవలసి వస్తుందనే భయము కాబోలు! ప్రస్తుతంలో ఆడాళ్లకు అన్నింటిలోను ప్రత్యేకపుసీట్లు యిస్తోంటే, ఆడాళ్ల చదువంటే వెంకట్రావు కింత ద్వేషమెందు కుండాలి?

ఒకనాడు వెంకట్రావు నరిసింహంయింటికి షికారుగా వెళ్లాడు మాటల సందర్భంలో 'ఒరే ఫ్రండూ, సుశీల పెండ్లియీడు దాటింది తగిన సంబంధం ఏదైనావుంటే చూడ'న్నాడు నరిసింహం

'సుశీలకు యింకా పెండ్లి కాలేదా? వయస్సెంత?' అన్నాడు వెంకట్రావు

'వయస్సు పద్దెనిమిదే' అన్నాడు నరిసింహం

వినోదిని

'ఒకేతొందరేముందిరా! అదే చేసుకుంటుం' దన్నాడు వెంకట్రావు

'సి వేళాకోళము కట్టిపెట్టి మంచిసంబంధముంటే చూ' డన్నాడు నరసింహం

సుశీల, సుగుణమణి 'upto date fashion' లో 'dress' అయి రోజూ కారులో స్కూలుకు వెళ్లడం మామూలు అనగా బూటు, స్టాకింగ్సు, కళ్లజోడు ధరించి, చంకవరకు వుండే బాడీలు ధరించి ప్రస్తుత సినిమా నటీకులను 'imitate' చేస్తూ, వాళ్లకంటే అంద కత్తె లనిపించుకోవాలనే వుద్దేశంతో సహజ సౌందర్యం లేకపోయినా లవండరుసబ్బులు, ఫేసు పౌడర్లు, క్రీములతో అయినా రాకపోతుందా అని, యిరువదవ శతాబ్దపు స్త్రీల




తోటె మన సుశీల, సుగుణమణికూడ బయలుదేరేవారు—బడికి సహజంగా స్త్రీకి మొగవాడికంటే ఎక్కువ తెలివి తేటలుంటాయి అని అనుకోడమే కాని అది మనవాళ్లకు 'apply' కాలేదు దానికి కారణం, తోడి బాలురకేసి క్లాసులో వీళ్లుచూడడం, వాళ్లు వీళ్లకేసి చూడడం మాష్టరు చెప్పేది వినకపోవడం చేతనేమో!

కొంత కాలానికి మన నరసింహం, సుశీలను ఒక బి. ఏ. ప్యాసయిన జయరావు కిచ్చి పెండ్లిచేసెను పాపం, జయరావు దాని చెప్పుచేతలలో వుండవలసివచ్చేదికాని సుశీల ఎప్పుడు వాని కనుకూలముగా వుండేది కాదు. కాని కొంతకాలమైన సంసార సుఖము అనుభవింపక అదృష్ట వంతుడు కనుక పరలోకాని కేగేడు జయరావు సుశీల వితంతువైంది వితంతువని ఎరుగున్న వాళ్లనుకోవాలికాని ముత్తయిదువ క్రిందనే చలామణి అవుతోంది?

బొట్టు మొగుడుండగనే లేదు మెగమున పసుపు క్రీములు రాగానే అంతరించింది కారపు కిల్లీ వేయడం తప్పలేదుకదా? తక్కిన ప్రాంతాలలో ఏలాగున్నా విజయ నగరంలో కారపుకిల్లీ వేయకపోవడమే తప్పు తక్కిన పని పాటలకేమి లోటులేకుండా, అమరేడు కారు డ్రైవరు

సుగుణమణిని, తండ్రి ఆలోచించి, కలెక్టరు చేసే రామయ్యాగార్కి రెండవ వివాహాని కిచ్చేడు

మన రామయ్యాగార్కి అట్టే లేవు ఏళ్లు,—ఏభైయే కాని, ఎందుకిచ్చేడని అడగవచ్చు వానికి యిరవై వేలు ఏటా వచ్చే ఆస్తి కలదు ఎవరు వెనక దిక్కు లేరు నరి సింహం, ఆస్తికోసం, తనకున్నా, ఎదరాస్తికి ఆసించేడు. రామయ్యగారు పెద్దపిల్ల కదా అని అందాన్ని చూసి చేసు కున్నాడు

ముసలాడికి, పడుచు పెళ్లాం ఎందుకని అందరు అను కుంటారా? తప్పెవ్వరిదో, రామయ్యదో, నరసింహందో,

—శివాజ—

## ముండా? ముత్తయిదా?

పారకులే గ్రహించాలి నవనవలాడుతున్న సుగుణమణికి ముసలి మొగుడెందుకు?

ఇంతకు తప్పు సుగుణమణిదా? అంత, కామం పెట్టిన విధాతదా?

స్త్రీ సంగతి ఎరుగుండీ, డబ్బుకు కక్కుర్తిపడ్డ నరసింహందా! ఏభైయి ఏళ్లు వచ్చినా పెండ్లి కాసపడ్డ రామయ్యదా?

మనవాళ్లకు వితంతువులకు రెండవ పెళ్లి కూడదుట కాని ఏభైఏళ్లు వచ్చిన పెళ్లిట' పెళ్లి అంటే అంత సంబరం ఎందుకూ!

సుగుణమణి, సుశీల కారులో dress అయి సాయంత్రం, విలాసార్థంగా, షికారు పోతూంటే, 'ముండా? ముత్తయిదా?' అని అనుమానం వూళ్లో వాళ్లందరకూ ఎందుకు? అందరు ముత్తయిదులే

